



జెండా వందనం చేస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్, (ఇన్‌సెట్‌లో) మాట్లాడుతున్న కలెక్టర్

అన్నివర్గాల సంక్షేమమే లక్ష్యం

స్వేచ్ఛ, సామాజిక న్యాయం అందించేలా ముందుకు

- రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి ప్రాధాన్యత
- కడా ఆధ్వర్యంలో రూ.1,473 కోట్లతో అభివృద్ధి
- వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్
- కలెక్టరేట్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు
- జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన

వికారాబాద్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ప్రజా పాలన, పారదర్శకతతో సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అంతకు ముందు కలెక్టర్ సాయుధ బలగాల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుంచి 4 పథకాలను అమలు చేస్తున్నామని, క్షేత్ర స్థాయిలో పరిశీలించిన లబ్ధిదారులకు ఈ పథకాలను వర్తింపజేశామన్నారు. రూ.2 లక్షల లోపు రుణాలు తీసుకున్న రైతులకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏకకాలంలో రుణ మాఫీ చేసిందన్నారు. జిల్లాలో 1,00,358 మంది రైతులకు రూ.849.30 కోట్ల రుణ మాఫీ జరిగిందన్నారు.



విద్యార్థుల విన్యాసాలు

కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ(కడా) ద్వారా ప్రభుత్వ వైద్య, నర్సింగ్, ఫిజియోథెరపీ, వెటర్నరీ కళాశాలల నిర్మాణం పనులతో పాటు ఇన్‌స్పెక్షన్ బంగళాలు, 5 బ్రిడ్జిల నిర్మాణం పనులు చేపట్టేందుకు రూ.1,473 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా జిల్లాలో ఈ ఏడాది రూ.581.24 కోట్లతో 1,288 పనులు చేపట్టగా, వాటిలో రూ.124.31 కోట్ల విలువైన 256 పనులు పూర్తయ్యాయన్నారు. జిల్లాలో రహదారి సదుపాయం మెరుగు

మిగతా 6వ పేజీలో...





పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి





జెండా వందనం చేస్తున్న కలెక్టర్ గౌతమ్, (ఇన్‌సెట్‌లో) మాట్లాడుతున్న కలెక్టర్

అన్ని రంగాల్లో అభివృద్ధి

రాష్ట్రంలోనే ముందు వరుసలో మేడ్చల్



విద్యార్థుల నృత్యప్రదర్శన

- అందరి సమన్వయంతో ముందుకు
- మేడ్చల్ కలెక్టర్ గౌతమ్ పోట్రు
- కలెక్టరేట్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

మేడ్చల్ జనవరి 26(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాను అందరి సమన్వయంతో అభివృద్ధిలో ముందు వరుసలో నిలుపుదామని కలెక్టర్ గౌతమ్ పోట్రు అన్నారు. కలెక్టరేట్‌లో ఆదివారం అట్టహాసంగా నిర్వహించిన 76వ గణతంత్ర వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం జిల్లా ప్రగతి నివేదికను చదివి వినిపించారు. జిల్లా అభివృద్ధి పథంలో ఎంతో ముందంజలో ఉందని, మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయం, సహకారం అవసరమన్నారు. ఎందరో అమరవీరుల త్యాగాలతో స్వతంత్ర దేశంగా ఆవిర్భవించిన భారతావనిలో అభివృద్ధి ఫలాలను అన్ని వర్గాలకు అందించడానికి కృషి చేద్దామన్నారు. హైదరాబాద్ మహానగరం చుట్టూ విస్తరించి ఉన్న జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్దామన్నారు. రాష్ట్రంలోనే జిల్లాను అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు అన్ని రకాల చర్యలు చేపడదామన్నారు. అవసరమైన సమీక్షలు చేసుకుంటూ ముందుకు వెళ్లేందుకు అందరి సహకారం అవసరమన్నారు.

అట్టహాసంగా వేడుక

కలెక్టరేట్‌లో నిర్వహించిన గణతంత్ర వేడుకలను జిల్లా యంత్రాంగం అట్టహాసంగా నిర్వహించింది. ఈ వేడుకల్లో జిల్లాలోని ఆయా పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం ఉద్యోగ నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి కలెక్టర్ ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్‌రెడ్డి, డీసీపీ కోటిరెడ్డి, డీఆర్‌ఓ హరిప్రియ, ఏఓ రామ్మోహన్‌రావు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మేడ్చల్ కలెక్టరేట్‌లో విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన

ఉత్తమ సేవలకు ప్రత్యేక గుర్తింపు 5

ప్రత్యేక పాలన షురూ..



బల్దియాలకు ప్రత్యేక అధికారుల నియామకం

- నేటి నుంచి ప్రత్యేక అధికారులదే నిర్ణయాధికారం
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



పరిగి/మేడ్చల్ జనవరి 26(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మున్సిపాలిటీల పాలకవర్గాల గడువు ఆదివారం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లాలోని 15 మున్సిపాలిటీలు, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో 13 మున్సిపాలిటీలు, వికారాబాద్ జిల్లాలో నాలుగు బల్దియాలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది.

మేడ్చల్ జిల్లాలో ప్రత్యేక అధికారులు :

బోడుప్పల్ మున్సిపాలిటీకి ఎంఆర్‌డీసీఎల్ ఎండీ ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, దమ్మాయిగూడకు మేడ్చల్ అదనపు కలెక్టర్ రాధికాగుప్తా, దుండిగల్‌కు డీడీఎంఏ, సీ అండ్ డీఎంఏ హైదరాబాద్ వి.సాయినాథ్, ఘట్‌కేసర్‌కు మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా, గుండ్లపోచంపల్లికి జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ సీఎన్ రఘుప్రసాద్, జవహర్‌నగర్‌కు జేడీఎంఏ/ సీడీఎం హైదరాబాద్ బీ.సంధ్య, కొంపల్లికి ఎంఏ అండ్ యూడీ సెక్షన్ ఆఫీసర్ చంద్రమోహన్, మేడ్చల్‌కు జేడీఎంఏ/ సీ అండ్ డీఎంఏ నారాయణరావు, నాగారానికి మేడ్చల్ అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, నిజాంపేట్‌కు జీహెచ్ఎంసీ అడిషనల్

మిగతా 5వ పేజీలో...

నాలుగు బల్దియాలకు ఒక్కరే..

వికారాబాద్ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలకు ఒకే ఉన్నతాధికారిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సుధీర్ ప్రత్యేక అధికారిగా సోమవారం నుంచి బాధ్యతలు చేపట్టనున్నారు. జిల్లాలోని నాలుగు పురపాలికలకు నలుగురు ప్రత్యేక అధికారులను నియమిస్తారని అంతా భావించారు. అయితే ఒక్క అధికారికే బాధ్యతలు ఇవ్వడం గమనార్హం. నాలుగు మున్సిపాలిటీలకు ఒకే అధికారి కొనసాగడం వల్ల పాలనపరంగా సవాళ్లు ఎదురయ్యే పరిస్థితులు లేకపోలేదు. అన్నిచోట్ల ఇంజినీరింగ్ విభాగం అధికారుల కొరత తీవ్రంగా ఉంది.

రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన కేసీఆర్

- త్వరలో రైతుభరోసా రూ.15వేలు చేస్తాం
- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



అర్హులకు సంక్షేమ పథకాల ప్రొసీడింగ్స్‌ను అందజేస్తున్న ప్రసాద్ కుమార్

వికారాబాద్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ధనిక రాష్ట్రాన్ని కేసీఆర్ తన పదేళ్ల పాలనలో అప్పులపాలు చేశాడని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మండిపడ్డారు. ఆదివారం వికారాబాద్ మండలం పెండ్లిమడుగు గ్రామంలో ప్రజా పాలనలోభాగంగా నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభోత్సవంలో ఆయన లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ప్రొసీడింగ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుభరోసా ప్రస్తుతం రూ. 12 వేలు ఇస్తున్నామని, త్వరలో రూ. 15 వేలకు పెంచుతామన్నారు. పెండ్లిమడుగు నుంచి చిట్టిగిద్ద వరకు రోడ్డును నెల రోజుల్లో మంజూరు చేయిస్తానన్నారు. తాను స్పీకర్ పదవిలో ఉండడంతో వికారాబాద్ నియోజకవర్గం ప్రతిష్ట పెరిగిందని, స్పీకర్ హోదాలో ఉండడంతో నియోజకవర్గానికి నిధులు పెద్ద ఎత్తున వస్తున్నాయన్నారు. కోట్‌పల్లి ప్రాజెక్టు ఆధునీకరణకు రూ.120 కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు. కార్యక్రమంలో

మిగతా 6వ పేజీలో...



లబ్ధిదారుడికి ప్రొసీడింగ్ కాపీ అందజేస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్

కొడంగల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. ఆయన నాలుగు సంక్షేమ పథకాల అమలుకు ఆదివారం కొడంగల్ మండలంలోని అన్నారం గ్రామంలో ఎస్పీ నారాయణరెడ్డి, అటవీ శాఖ జిల్లా అధికారి జ్ఞానేశ్వర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరికి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు మంజూరు అవుతాయని తెలిపారు. మండలానికి ఒక గ్రామం ఎంపికతో పథకాలను లాంఛనంగా ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీవో ఉషశ్రీ, ఏడీఏ శంకర్‌రాథోడ్, సీఐ శ్రీధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అనితాపకీరప్ప, ఉప సర్పంచ్ ప్రహ్లాద్‌రెడ్డి, దీపక్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం

- అర్హులందరికీ లబ్ధి చేకూరుతుంది
- ప్రజలు సమన్వయం పాటించాలి
- ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు
- ఘణపురంలో సంక్షేమ పథకాల ప్రారంభోత్సవం
- హాజరైన కలెక్టర్ గౌతమ్ పోట్రు



లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేస్తున్న కేశవరావు, కలెక్టర్ గౌతమ్

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 26(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి చేసి మాట నిలబెట్టుకుంటుందని ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఘణపురంలో ఆదివారం నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి వచ్చే ఆదాయాన్ని బట్టి సంక్షేమ పథకాలను కాలానుగుణంగా పూర్తి చేస్తామన్నారు. అర్హులందరికీ పథకాలు అందేవరకు ప్రజలు కొంత సమన్వయం పాటించాలని కోరారు. పథకాల అమలుపై ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. గ్రామాల్లో అర్హులను గుర్తించి, సంక్షేమ పథకాలు వారికి అందించే విధంగా చూడాలని అధికారులకు సూచించారు.

పథకాల అమలు నిరంతర ప్రక్రియ

ఈ సందర్భంగా కలెక్టర్ కలెక్టర్ గౌతమ్ పోట్రు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని అన్నారు. మొదటి విడతలో పేర్లు రానివారు నిరాశ చెందరాదని, అర్హులైన వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఘణపూర్ గ్రామంలో రైతు భరోసా 117 మందికి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 17, ఇందిరమ్మ ఇళ్లు 117, రేషన్‌కార్డులు 176 మందికి మొత్తం 427 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రజాపాలన ప్రత్యేకాధికారి శశాంక, జిల్లా అధికారులు చంద్రకళ, సుగుణబాయి, సాంబశివరావు, ప్రశాంత్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్, మలిపెద్ది సుధీరెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనిజంగయ్య యాదవ్, బద్దం గోపాల్‌రెడ్డి, వేముల మమత, మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్ హయాంలోనే షాద్‌నగర్ మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధి

షాద్‌నగర్ అర్బన్, జనవరి 26(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే షాద్‌నగర్ మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధిని సాధించిందని ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. షాద్‌నగర్ మున్సిపల్ ఆఫీసులో ఆదివారం చైర్మన్, కౌన్సిలర్లకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి నవీన్‌కుమార్‌రెడ్డి హాజరై మున్సిపల్ పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు. ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అందించిన సహకారంతో షాద్‌నగర్ పట్టణంలో తాగునీటి సమస్యను తీర్చి, సీసీ రోడ్లు, మురుగునీటి కాలువలను నిర్మించి, వీధి దీపాలను ఏర్పాటు చేసి, మౌలిక సదుపాయాలను కల్పించారని తెలిపారు. పట్టణ అభివృద్ధిలో చైర్మన్, కౌన్సిలర్ల కృషి అమోఘమని నవీన్‌కుమార్‌రెడ్డి అభినందించారు. అంతకు ముందు బీఆర్ఎస్ ఆఫీసులో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో చైర్మన్ కె.నరేందర్, వైస్ చైర్మన్ నటరాజ్‌లతో పాటు బీఆర్ఎస్ కౌన్సిలర్లను సన్మానించారు. కమిషనర్ వెంకన్న, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాబయ్య, బీఆర్ఎస్ నాయకులు వి.నారాయణరెడ్డి, వై.రవీందర్ యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, వై.మురళీయాదవ్, సత్యనారాయణ పాల్గొన్నారు.



సన్మానం పొందిన చైర్మన్, కౌన్సిలర్లతో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

వ్యసనాలకు దూరంగా ఉండాలి



మంచాల, జనవరి26 (ఆంధ్రజ్యోతి): యువత వ్యసనాలకు అలవాటుపడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, వాటికి దూరంగా ఉండాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు సూచించారు. మంచాల మండల పరిధి జాపాలలో ఆదివారం జేపీఎల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంటును ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఏసీపీ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని సమాజహితానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐ మధు, జేపీఎల్ ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

జ్యోతిబాపూలే సేవలు చిరస్మరణీయం

కడ్తాల, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): సామాజిక అసమానతలు, కుల వివక్ష, అన్యాయాలను రూపు మాపడానికి తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు మహాత్మ జ్యోతిబా పూలే అని, ఆయన సేవల చిరస్మరణీయమని బీసీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు పిప్పళ్ల వెంకటేశ్ అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కాంటేకార్ తిరమలేశ్వర్ సహకారంతో ఏర్పాటుచేసిన జ్యోతిబా పూలే విగ్రహాన్ని ఆదివారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.























ఉత్తమ సేవలకు ప్రత్యేక గుర్తింపు

ప్రశంసా పత్రాలు అందజేసిన కలెక్టర్లు ● వికారాబాద్‌లో 167, మేడ్చల్‌లో 165 మందికి అవార్డులు

వికారాబాద్/మేడ్చల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో వివిధ శాఖల్లో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ఆదివారం జరిగిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్లు ప్రశంసా పత్రాలు అందజేశారు. వికారాబాద్ జిల్లాలో 167 మంది అధికారులు, ఉద్యోగులకు కలెక్టర్ ప్రతీక్‌జైన్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఇందులో వివిధ శాఖలకు సంబంధించి 128 మంది అధికారులకు, సిబ్బందికి, 39 మంది పోలీసు శాఖ అధికారులకు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. అలాగే మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 165 మంది అధికారులు, ఉద్యోగులకు కలెక్టర్ గౌతమ్ అవార్డులు ప్రదానం చేశారు. జిల్లాలో వివిధ శాఖల్లో పని చేస్తున్న 165 మందికి కలెక్టర్ అవార్డులు అందజేశారు.



కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్

మేడ్చల్ జిల్లా అధికారులు





కలెక్టర్ గౌతమ్ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి, పక్కన జిల్లా అధికారులు

వికారాబాద్





ఇష్టారాజ్యంగా ఐదేళ్ల పాలన



మాట్లాడుతున్న వైస్ చైర్‌పర్సన్ దీప నర్సింహులు, ఫ్లోర్ లీడర్ శోభారాణి, కౌన్సిలర్లు

తాండూరు, జనవరి 26(ఆంధ్రజ్యోతి): తాండూరు మున్సిపాలిటీ ఐదేళ్ల పాలన భార్యాభర్తలకు ఇష్టారాజ్యంగా మారిందని తాండూరు మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దీపానర్సింహులు, ఫ్లోర్ లీడర్ శోభారాణి, కౌన్సిలర్లు మంకాల రాఘవేందర్, సంగీతఠాకూర్, వరాల శ్రీనివాస్‌రెడ్డి, ఆసిఫ్, నాయకులు ఎర్రం శ్రీధర్, గుండప్పలు ఆరోపించారు. ఆదివారం తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. చరిత్రలో ఎక్కడా లేనివిధంగా మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న పరిమళ్ అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారన్నారు. దొంగల పాలన, దొంగ ఓటు వ్యవహారంతో సాగిందని ఆరోపించారు. భర్త బెదిరింపలు, భార్య అవినితి ఐదేళ్ల సాగిందని, ప్రజలకు చేసింది ఏమి లేదని విమర్శించారు. కోర్టుల చుట్టూ తిరుగుతూ తాండూరు మున్సిపాలిటీ పరువు ప్రతిష్టలను దెబ్బతిసిన ఘనత చైర్‌పర్సన్‌కే దక్కిందని వ్యాఖ్యానించారు. భార్యభర్తల బెదిరింపులకు మున్సిపల్‌లో అధికారులు ఆత్మహత్యాయత్నం చేసుకున్నారని పేర్కొన్నారు.

కలుపు తీసిన బైక్‌రైడర్స్



టమాట చేనులో కలుపు తీస్తున్న బైక్ రైడర్స్

పూడూరు, జనవరి 26, (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్నం యువత వినూత్నంగా ఆలోచించారు. వ్యవసాయంపై ఆసక్తి పెంచేలా ఇండియ్ అప్రోడ్ ప్లాన్ బైక్ రైడర్స్ ఆధ్వర్యంలో 18 మంది యువకులు ఆదివారం పూడూరు మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో పొలంబాట పట్టారు. అక్కడ టమాట చేనులో పెరిగిన కలుపును తొలిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు వ్యవసాయంపై ఆసక్తి పెంపొందించేందుకే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రతి ఏడాది ఏదో ఒక అవగాహన కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. పొలంలో పనిచేయం సంతోషానిచ్చిందని పేర్కొన్నారు. అనంతరం మహిళా రైతుకు కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. యువకులను చూసిన గ్రామస్తులు, రైతులు హర్షం వ్యక్తం చేశారు.

పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

కీసర, జనవరి 26(ఆంధ్రజ్యోతి): పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు మేడ్చల్ అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొత్త రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీ య భరోసా పథకాలను ఆదివారం భోగారంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మేడ్చల్ అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు ప్రభుత్వం రేషన్ కార్డులు మంజురు చేయడం సంతోషకరమైన విషయమన్నారు. ఇళ్లు లేని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు, వ్యవసాయానికి పెట్టుబడి కింది రైతు భరోసా, స్థలం ఉన్న వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రూ.5 లక్షలు మంజురులో లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. పథకాలు రానివారు ఆందోళన చెందాల్సిన పని లేదని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో ఉపేందర్‌రెడ్డి, తహసీల్దార్ అశోక్, మండల వ్యవసాయ అధికారి మాదవీలత, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు

శామీర్‌పేట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని శామీర్‌పేట మండల స్పెషలాఫీసర్, జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శంకర్‌కుమార్, జిల్లా హార్టికల్చర్ ఏడీ శ్రీధర్ అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా శామీర్‌పేట మండలం పొన్నాల్ గ్రామంలో వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు కలసి వివిధ పథకాల కింద ఎంపికైన 647 మంది లబ్ధిదారులకు పథకాల ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్ ఏడీ శ్రీధర్, ఎంపీడీవో మమతాబాయి, తహసీల్దార్ యాదగిరిరెడ్డి, మేయర్ శాంతికోటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నందారంలో..

దౌల్తాబాద్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు అర్హులైన లబ్ధిదారులకు అధికారులు అందించారు. ఆదివారం దౌల్తాబాద్ మండలంలోని నందారం గ్రామంలో ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి, తహసీల్దార్ గాయత్రి, ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్సై రమేష్‌గౌడ్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించారు. అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు మంజూరు చేస్తుందని తెలిపారు.

పరిగి జైలు ఉద్యోగినికి ఉత్తమ సేవా పురస్కారం

పరిగి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): జైళ్ల శాఖలో ఉత్తమ సేవలు అందించిన పరిగి సబ్‌జైలులో జూనియర్ అసిస్టెంట్ వనజను ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపిక చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం నగరంలోని చర్లపల్లిలో జైళ్ల శాఖ డీజీ డాక్టర్ పి.సౌమ్యమిశ్రా చేతుల మీదుగా వనజ ఉత్తమ సేవా పురస్కారంతోపాటు రూ.5 వేల క్యాష్ అవార్డును అందుకున్నారు.



ఆదిభట్ల సీఐ రాఘవేందర్‌రెడ్డికి..

ఆదిభట్ల జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఆదిభట్ల సీఐ ఎస్. రాఘవేందర్‌రెడ్డి ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ఆదివారం జరిగిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, మహేశ్వరం డీసీపీ సునీతారెడ్డిలు ఉన్నారు.



రూ.119 కోట్లతో అభివృద్ధి

- స్పీకర్ హయాంలో ప్రగతి పరుగులు
- రిజర్వేషన్ వస్తే మళ్లీ చైర్‌పర్సన్ అవుతా
- వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులారమేశ్



వికారాబాద్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఐదేళ్ల కాలంలో వికారాబాద్ పట్టణాన్ని రూ. 119 కోట్లతో అభివృద్ధి చేశామని, మరోసారి రిజర్వేషన్ అనుకూలంగా వస్తే చైర్‌పర్సన్ అవుతానని, ఆ మేరకు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మాట ఇచ్చారని మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులారమేశ్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మునిసిపల్ కార్యాలయంలో చివరి రోజు చైర్‌పర్సన్ హోదాలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు పదవి ఇచ్చిన బీఆర్ఎస్ అంటే గౌరవం ఉందని, కొందరూ చెప్పుడు మాటల వల్ల పార్టీని వీడడం జరిగిందన్నారు. కరోనా సమయంలో ఎంతో సేవ చేశామని ఎంతో మంది ప్రాణాలను కాపాడామనే ఆత్మసంతృప్తి ఉందన్నారు. 34 వార్డుల కౌన్సిలర్లు, ప్రజలు అందరూ సహకరించారని, పలువురు కౌన్సిలర్లు విభేదించినా వారి సహకారం కూడా మరువలేనిదని అన్నారు. చిన్ననాటి నుంచి తెలుసుకున్న విషయాల కంటే ఈ ఐదేళ్లలో ఎంతో తెలుసుకున్నానని, రాజకీయం విలువలు తెలిశాయన్నారు. నాలుగేళ్లలో బల్దియా అభివృద్ధి కాలేదని, చివరి సంవత్సరంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అభివృద్ధి చేపిస్తానని మాట ఇచ్చారని అన్న మాట ప్రకారం అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారన్నారని తెలిపారు. ఆయన హయాంలో వికారాబాద్ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతోందని ఆమె భరోసా వ్యక్తం చేశారు.

డాక్టర్ బీవీ రావు సేవలు చిరస్మరణీయం

కొత్తూర్, జనవరి 26:(ఆంధ్రజ్యోతి) పౌల్ట్రీ పితామహుడు డాక్టర్ బీవీ రావు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని వెంకటేశ్వర్ హేచరీస్ జనరల్ మేనేజర్ డాక్టర్ అల్వాల్‌రెడ్డి అభివర్ణించారు. డాక్టర్ బీవీ రావు వర్ధంతిని పురస్కరించుకుని మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ వద్ద గల వెంకటేశ్వర్ హెచరీస్‌లో ఆవరణలో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటుచేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



బీవీ రావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అల్వాల్‌రెడ్డి, సిబ్బంది

డాక్టర్ అల్వాల్‌రెడ్డి మాట్లాడుతూ బీవీ రావు పౌల్ట్రీ రంగాన్ని దేశవ్యాప్తంగా విస్తరింపజేసి ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. పౌల్ట్రీ పరిశ్రమల ద్వారా లక్షలాది మంది ఉపాధి పొందుతున్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా హెచరీస్‌కు చెందిన 5వేల మంది ఉద్యోగులకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశామని, 10వేల మంది ఉద్యోగులకు భోజన వసతి కల్పించామని చెప్పారు. కార్యక్రమంలో సంజయ్, రవికుమార్, ఐఎస్ఎస్ మూర్తి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాకు అవమానం!

షాద్‌నగర్ అర్బన్, జనవరి 26(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ పట్టణంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆవిష్కరించిన జాతీయ జెండాకు అవమానం జరిగింది. షాద్‌నగర్ ఆర్అండ్‌బీ భవనం ఎదురుగా ఉన్న ఆనాథశ్రయుల కేంద్రంపై తలకిందులుగా అవనతమై జెండా కనిపించింది. ఆదివారం మధ్యాహ్నం అటుగా వెళ్తున్నవారు గమనించి ఫొటోలు, వీడియోలు తీశారు. కాగా అనాథాశ్రయుల భవనంపై నిర్వాహకురాలు సదాలక్ష్మి సక్రమంగానే జెండాను ఆవిష్కరించిందని, ఆ తరువాత గుర్తుతెలియని వ్యక్తులు జెండాను తీసి తలకిందులుగా చేశారని మున్సిపల్ కమిషనర్ వెంకన్న అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసి విచారణ చేయిస్తామని తెలిపారు.



తలకిందులుగా ఉన్న షాద్‌నగర్ అనాథాశ్రయం వద్ద ఎగరేసిన జెండా

అలస్యమైంది.. కలెక్టర్‌తో మాట్లాడుతా..

చౌదరిగూడ, జనవరి 26(ఆంధ్రజ్యోతి): నా పాఠశాల నా ఇష్టం.. జెండా ఏ సమయంలోనైనా ఎగురవేస్తా.. ప్రభాతభేరి సమయానికి కావాలని రూల్ ఉందా? అయినా మీకు నా ఫొటో తీసేంత దమ్ము ఉందా? అవసరమైతే కలెక్టర్‌తో మాట్లాడుతా.. అంటూ ఓ జీహెచ్ఎం మీడియా ప్రతినిధులపై కస్సుబుస్సుమన్నారు. ఈ సంఘటన ఉదయం 9.38 నిమిషాలకు ఇంద్రనగర్‌లో జెండావిష్కరణ చేసే సమయంలో జిల్లేడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రనగర్ ఉన్నత పాఠశాలలో చోటుచేసుకుంది. పాఠశాల ఆవరణలో ఉన్న ప్రాథమిక, అంగన్ వాడీ కేంద్రాల్లో సైతం ఆలస్యంగా జెండా ఆవిష్కరణ చేసిన తీరుపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ జగదీశ్వర్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్‌లు జెండాను ఎగురవేయాలని సూచించారు. జీహెచ్ఎం ఉదయ్‌కుమార్ తీరుపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని గ్రామస్థులు మీడియాకు తెలిపారు.

వేడుకలకు దూరంగా వ్యవసాయ కార్యాలయం

కేశంపేట, జనవరి 26(ఆంధ్రజ్యోతి): కేశంపేట మండల వ్యవసాయ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించలేదు. ఎందుకని పలువురు ఏవో శిరీషను ప్రశ్నించగా అద్దె భవనంలో మండల వ్యవసాయ కార్యాలయం కొనసాగుతుందని, తన వద్ద సిబ్బంది లేరని పొంతన లేని సమాధానం ఇచ్చారు. తాను ప్రత్యేకాధికారిగా ఉన్న గ్రామంలో జెండావిష్కరణలో పాల్గొన్నానని చెప్పింది. విచిత్రమేమింటంటే ఏఈవోలు తమ పరిధిలో ఉండరని, వారు ఏడీఏ పరిధిలోని పనిచేస్తారని.. తమ క్లస్టర్ పరిధిలోని రైతు వేదికలో జెండాను ఆవిష్కరిస్తారని ఉచిత సమాధానం ఇచ్చారు.

ప్రత్యేక పాలన షురూ..

(3వ పేజీ తరువాయి)

కమిషనర్ (ఎడీఎంఏ)రఘుప్రసాద్, పీర్జాదిగూడకు ఎంఆర్‌డీఎల్ ఎండీ ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, పోచారం బల్దియాకు ఎంఆర్‌డీఎల్ ఎండీ ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, తుముకుంట కు జేడీఎంఏ/ సీడీఎంఏ హైదారాబాద్ బీ.సంధ్యలను నియమించింది.

రంగారెడ్డి జిల్లాలో ప్రత్యేక అధికారులు

ఆదిబట్ల బల్దియాకు రంగారెడ్డి అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, ఆమనగల్‌కు జేడీఎంఏ/ సీడీఎంఏ బీ. శ్రీనివాస్, బడంగ్‌పేట్‌కు సీఎం ప్రత్యేక కార్యదర్శి పీ.శ్రీనివాస్‌రెడ్డి, బండ్లగూడ జాగీర్‌కు జేడీఎంఏ/ సీడీఎంఏ పీ.శ్రీధర్, ఇబ్రహీంపట్నంకు రంగారెడ్డి అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, జల్‌పల్లికి జేడీఎంఏ/ సీడీఎంఏ బీ.శ్రీనివాస్, మణికొండ కు అర్‌డీఎంఏ హైదరాబాద్ జే.శ్రీనివాస్‌రావు, మీర్‌పేట్‌కు రంగారెడ్డి అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, నార్సింగి జేడీఎంఏ/ సీడీఎంఏ పీ. శ్రీధర్, పెద్దఅంబర్‌పేట్‌కు రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, షాద్‌నగర్‌కు రంగారెడ్డి అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, శంషాబాద్‌కు జేడీఎంఏ/ సీడీఎంఏ పీ.శ్రీధర్, శంకర్‌పల్లికి డీడీఎంఏ/ సీ అండ్ డీఎంఏ హైదరాబాద్ సాయినాథ్, తుక్కుగూడకు జేడీఎంఏ/ సీడీఎంఏ బీ. శ్రీనివాస్, తుర్కయాంజాల్‌కు రంగారెడ్డి అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్‌లను నియమించింది.

జాబితాలో పేర్లు లేవని గ్రామస్తుల ఆందోళన

ఎమ్మెల్యే సమక్షంలో అధికారులను ప్రశ్నించిన ఈర్లపల్లి గ్రామస్తులు

చేవెళ్ల, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): అర్హులైన పేదలకు ఇళ్లు, రేషన్‌కార్డులు రాలేదంటూ గ్రామస్తులు మండిపడ్డారు. మండల పరిధిలోని ఈర్లపల్లిలో ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆదివారం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రభుత్వ పథకాల ప్రొసీడింగ్స్ అందజేసే కార్యక్రమం ప్రారంభించారు. అయితే, జాబితాలో తమ పేర్లు లేవని కొందరు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. అధికార పార్టీకి చెందిన వారి పేర్లు మాత్రమే రాశారని అధికారులను ప్రశ్నించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు రాలేదని, ఉన్న వారికే వచ్చాయని అధికారులను ప్రశ్నించడంతో కార్యక్రమం రాసాభాసగా మారింది. ఆర్డీవో చంద్రకళ ప్రజలకు సర్ధిచెప్పేందుకు ప్రయత్నించారు. గ్రామస్తులు వినిపించుకోకుండా సభలో ప్రశ్నలు వేయడంతో నేరుగా ఎమ్మెల్యే యాదయ్యతో మాట్లాడి లబ్దిదారులకు వచ్చిన జాబితా ప్రకారం పలువురుకి మంజూరు పత్రాలను అందజేశారు. జాబితాలో పేర్లు రానివారు మళ్లీ దరఖాస్తులు ఇవ్వాలని.. వారికి కూడా పరిశీలించి పథకాలను ఇస్తామని అధికారులు గ్రామస్తులకు సర్ధిచెప్పారు.

ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి

మహేశ్వరం, జనవరి 26(ఆంధ్రజ్యోతి): మంచి ఆరోగ్యంతో పాటు ఆధ్యాత్మిక చింతనను ప్రతీ ఒక్కరు అలవర్చుకోవాలని కేరళ విశ్వశాంతి కేంద్రం ప్రధాన కార్యదర్శి స్వామిజీ సునీల్‌దాస్ అన్నారు. మండల పరిధిలోని అవేర్ భగవతి పురంలో అవేర్ సంస్థ వ్యవస్థాపకులు మాధవన్‌జీ ఏర్పాటు చేసిన ఆసుపత్రి, యోగా కేంద్రాలను ఆయన ఆదివారం సందర్శించారు. ఆధ్యాత్మిక చింతనకు చాలామంది దేశ విదేశాలు తిరుగుతుంటారని.. అలాకాకుండా మాధవన్‌జీ హైదరాబాద్‌కు అతి చేరువలో అంతర్జాతీయ విమానాశ్రయానికి ఆనుకొని పెద్ద ఆసుపత్రులను, యోగా కేంద్రాలను ఏర్పాటు చేశారని.. త్వరలో ఇక్కడే లోకకల్యాణార్థం విశ్వశాంతి కేంద్రాన్ని కూడా ప్రారంభించను


వికారాబాద్ కలెక్టరేట్‌లో జెండా ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్


మేడ్చల్ టౌన్: గుండ్లపోచంపల్లిలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి


పరిగి: జెండాను ఆవిష్కరించిన డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

జనగణమన జయహే..


తాండూరు: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జాతీయగీతం ఆలపించారు. యువజనసంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాలల్లో విద్యార్థులు స్వంతంత్ర్య సమరయోధుల వేషధారణలో అలరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పలు గ్రామాల్లో విద్యార్థులు ర్యాలీలు నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. అధికారులు ప్రగతి నివేదికలు చదివి వినిపించారు.

- ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్, జనవరి 26


ఘట్‌కేసర్: మున్సిపల్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న కమిషనర్ చంద్రశేఖర్


బంట్వారం: మోడల్ స్కూల్‌లో జెండా వందనం చేస్తున్న విద్యార్థులు


ఘట్‌కేసర్: జెండాను ఆవిష్కరిస్తున్న సీఐ పందిరి పరశురాం


శామీర్‌పేటలో..


కొడంగల్‌లో 500 మీటర్ల జాతీయ జెండాతో విద్యార్థుల ర్యాలీ


పరిగిలో జెండా ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి


గ్రంథాలయం ఎదుట జెండా ఆవిష్కరిస్తున్న గ్రంథాలయ చైర్మన్ రాజేశ్‌రెడ్డి


పెద్దేముల్: జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు

అర్హులందరికీ పథకాలు అందిస్తాం

తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు రూరల్, జనవరి 26, (ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని చెనిగేష్‌పూర్ గ్రామంలో నాయకులు శ్రీశైలంగౌడ్, వెంకటేష్, రాజుగౌడ్‌లతో కలిసి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. చెనిగేష్‌పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు 201, రేషన్ కార్డులు 62, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 66, రైతు భరోసా 280 మంది రైతులకు 607. 32 ఎకరాలకు గాను రూ.36లక్షల 40వేల 347లను వారి ఖాతాలో జమా చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను మాజీ సర్పంచ్ శ్రీశైలంగౌడ్, కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉత్తంచంద్, పురుషోత్తంరావు, రాజ్ కుమార్, శరణు బసప్ప, వడ్డె శ్రీనివాస్, జెర్నె నాగప్ప, మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


తాండూరు మండలం చెనిగేష్‌పూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం

పెద్దేముల్, జనవరి 26(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌తోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మంబాపూర్ గ్రామంలో కొత్తగా మంజూరైన రేషన్‌కార్డుల ప్రొసీడింగ్స్‌ను లబ్ధిదారులకు అందజేశారు. యూనిటీ చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో సయ్యద్ మసూద్, మహమూద్, మన్నన్ సోదరులు అందించిన అంబులెన్స్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, కరణం పురుషోత్తంరావు, పీటర్ యాదయ్య, షైఫుస్, మండల అధ్యక్షులు గోపాల్, ఎల్లారెడ్డి, ప్రవీణ్ కుమార్, మహిపాల్‌రెడ్డి, మల్లేశం పాల్గొన్నారు.

బషీరాబాద్: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కాశీంపూర్ గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డుల పంపిణీ కార్యాక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి 109 రేషన్‌కార్డులు, 212 ఇందిరమ్మ ఇళ్లు, 31 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 455 మంది రైతులకు రైతు భరోసా మంజూరు పత్రాలను అందజేశారు. పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, వైస్ చైర్మన్లు అజయ్‌ప్రసాద్, చందర్‌నాయక్, మాజీ జడ్పీటీసీ మిర్యాణం శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కలాల్‌నర్సింహులుగౌడ్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్‌రావు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు వెంకటేష్, ఏఎంసీ మాజీ చైర్మన్ అరుణగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాలాల: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని తిమ్మాయిపల్లి గ్రామంలో రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా పథకాలను ప్రారంభించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, మాజీ ఎంపీపీ కరణం పురుషోత్తంరావు, మాజీ జెడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు నెరవేరుస్తున్నాం

పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

కులకచర్ల / చౌడాపూర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తుందని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి కులకచర్ల మండలంలోని అనంత సాగర్‌లో లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు అందించారు. గ్రామానికి 184 ఇందిరమ్మ ఇళ్లు, 246 రైతు భరోసా, 159 రేషన్ కార్డులు, 51 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు మంజూరైనట్లు తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ ఆంజనేయులు, సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య, పాంబండ ఆలయ చైర్మన్ మైపాల్‌రెడ్డి తదితరులున్నారు.

చౌడాపూర్ మండలంలో..

మండలంలోని మక్త వెంకటాపూర్‌లో ఎమ్మెల్యే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. గతంలో బీఆర్‌ఎస్ ప్రజలకిచ్చిన హామీలను విస్మరించిందని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రభు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్పటి అశోక్‌కుమార్, మొగులయ్య, నాగరాజు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.


చౌడాపూర్: లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

బొంరాస్‌పేట్ / దోమ: దోమ మండలంలోని శివారెడ్డిపల్లి గ్రామంలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అందించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఎవరూ ఆందోళన చెందొద్దని సూచించారు. మండలంలోని బాల్‌రెడ్డిగూడెంలో మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై.మహేందర్‌రెడ్డి, తహసీల్దార్ మనోహరచక్రవర్తి, మండల ప్రత్యేకాధికారి సదానందం, ఎంపీడీవో విజయలక్ష్మీ మంజూర్ పత్రాలను అందించారు.

లబ్ధిదారులకు మంజూరు పత్రాల అందజేత

మేడ్చల్ టౌన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాల లబ్ధిదారులకు ఆదివారం డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి గుర్తింపు పత్రాలను అందజేశారు. మండలంలోని సోమారంలో నిర్వహించిన గ్రామ సభ నిర్వహించి నాలుగు పథకాల కింద ఎంపిక చేసిన లబ్ధి దారులకు ఎంపిక పత్రాలను అందజేశారు. తహసీల్దార్ శైలజ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బంట్వారం: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మండల ప్రత్యేక అధికారి పోలీస్ కమలాకర్ రెడ్డి అన్నారు. నాగ్వారం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేశంతో కలిసి హాజరై లబ్ధిదారులకు నాలుగు పథకాలకు సంబంధించి ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు.

కోట్‌పల్లి: మండల పరిధిలోని కంకణాలపల్లి గ్రామంలో మండల ప్రత్యేక అధికారి అశోక్ కుమార్ 227 ఇందిరమ్మ ఇండ్లు, 82 రేషన్ కార్డులు, 57 ఆత్మీయ బరోస, రైతుబరోస పథకాలకు సంబంధించి ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో డానియల్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింగ్‌నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య పాల్గొన్నారు.


సోమారంలో మంజూరుపత్రాలు అందజేస్తున్న డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి

బొంరాస్‌పేట్ / దోమ: బొంరాస్‌పేట్ మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో సంక్షేమ పథకాల ప్రారంభోత్సవంలో భాగంగా లబ్ధిదారులకు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ మంజూర్ పత్రాలను అందించారు. రైతు భరోసా కింద 305, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 22, కొత్త రేషన్ కార్డులు 111, ఇందిరమ్మ ఇళ్లు 101 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ పాల్గొన్నారు.

మూడుచింతలపల్లి: కాంగ్రెస్ ప్రజల ప్రభుత్వమని మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులుయాదవ్ అన్నారు. కేశవరం గ్రామంలో పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేష్‌యాదవ్‌తో కలిసి ఇందిరమ్మ ఇండ్లు 160, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 11, రైతు భరోసా 514, రేషన్ కార్డులు 43 మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటనర్సింహారెడ్డి, డిప్యూటీ జడ్పీ సీఈవో నీరజ, ఎంపీడీవో వత్సలాదేవి పాల్గొన్నారు.

దుద్యాల: మండలంలోని సంగాయిపల్లిలో డీఎల్‌పీవో శంకర్‌నాయక్, తహసీల్దార్ కిషన్‌నాయక్ 9 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 174 రైతు భరోసా, 43 కొత్త రేషన్‌కార్డులు, 91 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందించారు. డీటీ వీరేశ్‌బాబు, ఎంపీడీవో శ్రీనివాస్, ఏవోలు హిమబిందు, లావణ్య, ఏఈవో జ్యోతి, పంచాయతీ కార్యదర్శి హరీశ్ ఉన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాం


సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న చైర్మన్ కొండల్‌రెడ్డి, తదితరులు

ఘట్‌కేసర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఐదేళ్లలో పోచారం మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపినట్లు పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ, నారపల్లి, ఇస్మాయిల్ ఖాన్‌గూడలో రూ.1.65 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పాలకవర్గం ఆదివారంతో గడువు ముగియడంతో పెద్దఎత్తున అభివృద్ధి పనులను ప్రారంభించారు. కార్యక్రమల్లో వైస్ చైర్మన్ రెడ్డియానాయక్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమమే లక్ష్యం

(3వ పేజీ తరువాయి)

పరిచేందుకు రూ.270 కోట్లతో చేపట్టిన 106 పనులు పురోగతిలో ఉన్నాయని, రూ.150 కోట్లతో సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లుగా మార్చే పనులు కొనసాగుతున్నాయని ఆయన చెప్పారు.

విద్యార్థుల మానసికోల్లాసానికి మూవీ క్లబ్

గురుకుల పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మానసికోల్లాసంతో పాటు పట్టుదల, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించే విధంగా సందేశాత్మక చిత్రాలను ప్రదర్శించేందుకు మూవీ క్లబ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. దీనికోసం ప్రతి మండలంలోని గురుకుల పాఠశాలలకు ప్రొజెక్టర్లు, స్క్రీన్లు, సౌండ్ సిస్టమ్‌లు, ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేశామన్నారు. జిల్లాలోని 22 ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లో 6 నుంచి 9వ తరగతి వరకు 6,700 మంది విద్యార్థులకు రూ.11 లక్షలతో వేద గణితం బోధిస్తూ సాధన చేయిస్తున్నామన్నారు. అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు ఇంగ్లీష్ భాష నైపుణ్యాన్ని పెంపొందించి అనర్గళంగా మాట్లాడాలనే లక్ష్యంతో విద్యార్థులకు యంగ్ ఆరేటర్స్ క్లబ్ ద్వారా జిల్లాలో 254 మంది ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇప్పించి ప్రతి పాఠశాలలో విద్యార్థులు ఇంగ్లీష్ మాట్లాడే స్థాయిని పెంపొందించేలా కృషి చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, సుధీర్, తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, ఆర్డీవో వసుచంద్రపాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, విన్యాసాలు ఎంతగానో ఎంతగానో ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు కలెక్టర్ జ్ఞాపికలను అందజేశారు.

కానిస్టేబుళ్లకు నగదు ప్రోత్సాహకాలు

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 26: విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసు కానిస్టేబుళ్లకు ఘట్‌కేసర్ సీఐ పరశురాం నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీసు సిబ్బంది నలుగురిని అభినందించి నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. కానిస్టేబుళ్ల దొంగలను పట్టుకోవడంలో ప్రదర్శించిన ధైర్యసాహసాలకు ప్రోత్సాహకం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, సింగిల్‌విండో చైర్మన్ సింగిరెడ్డి రామిరెడ్డి, ఎస్‌ఐలు ప్రభాకర్‌రెడ్డి, నర్సింహ, శ్రీకాంత్, శేఖర్, వంశీగౌడ్ పాల్గొన్నారు.

29న మహిళలకు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

వికారాబాద్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): సాయిరాం కంటి ఆస్పత్రి వద్ద ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి సహకారంతో మహిళలకు ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నామని సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షుడు జగదీశ్వర్ సింగ్ రాకూర్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ మధ్యకాలంలో ఎంతో మందికి క్యాన్సర్ ఉన్నా ఫోర్త్ స్టేజ్ వరకు గుర్తించలేక, కొద్ది రోజుల్లోనే క్యాన్సర్‌తో మరణిస్తున్నారన్నారు. క్యాన్సర్ లేకపోయినా టెస్ట్ చేసుకోవడం వల్ల క్యాన్సర్ ఉన్నట్లు తేలితే ఎంఎన్‌జే ఆస్పత్రిలో ఉచితంగా చికిత్స ఉంటుందని పేర్కొన్నారు. ఒక్కో టెస్ట్‌కు సుమారు రూ.6 వేల నుంచి రూ.8 వేల వరకు ఖర్చు అవుతుందని, అలాంటిది సత్యసాయి సేవా సంస్థల ద్వారా ఎంఎన్‌జే హాస్పిటల్ ఉచితంగా టెస్టులు చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

క్రైం కార్నర్

ప్రమాదవశాత్తు నీటిలో మునిగి బాలుడి మృతి

తాండూరు రూరల్, జనవరి 26, (ఆంధ్రజ్యోతి): అమ్మమ్మ, అత్తమ్మ, మామయ్యతో కలిసి కట్టెలకు వెళ్లిన బాలుడు మృతి చెందాడు. ఈ ఘటన తాండూరు మండల పరిధిలో ఎల్మకన్నెలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ విఠల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రాములు కుమారుడు రమేష్(12) శనివారం సాయంత్రం అమ్మమ్మ, మామయ్య, అత్తమ్మలతో కలిసి ఆటోలో వంట చెరుకు తెచ్చేందుకు బీరప్ప చెరువు వద్దకు వెళ్లాడు. బాలుడు ఆటోలో కూర్చుని ఉండగా అమ్మమ్మ, మామయ్య, అత్తమ్మ వంట చెరుకు తెచ్చేందుకు వెళ్లారు. తిరిగి వచ్చి చూడగా బాలుడు కనిపించలేదు. చెరువు గట్టుపై బాలుడి బట్టలు, చెప్పులు కనిపించగా, వెంటనే నీటిలో దిగి ఎంత వెతికినా కనిపించలేదు. తిరిగి ఆదివారం ఉదయం 9గంటలకు గట్టుకు కొద్ది దూరంలో మృతదేహం కనిపించింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నన్నారు. మృతదేహాన్ని తాండూరులోని జిల్లా ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

విద్యుత్ స్తంభం విరిగిపడి ఇద్దరికి గాయాలు

యాలాల, జనవరి 26, (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ స్తంభం విరిగిపడి ఇద్దరికి గాయాలైన ఘటన యాలాల మండల పరిధిలోని అగ్గనూరు గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ హైమద్ 8వ వార్డు నుంచి వెళ్తుండగా పక్కనే ఎలాంటి వైర్లు లేని శిథిలావస్థకు చేరిన స్తంభం విరిగి ట్రాక్టర్‌పై పడింది. దీంతో ట్రాక్టర్‌లో వెళ్తున్న డ్రైవర్‌తోపాటు పక్కన కూర్చున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని వైద్యం నిమిత్తం తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు.

ది కాంటినెంట్ రిసార్ట్ నిర్వాహకులపై కేసు

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 26: ది కాంటినెంట్ రిసార్ట్ మేనేజర్, ఈవెంట్ నిర్వాహకుడిపై ఘట్‌కేసర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, అంకు శాపూర్‌లోని ది కాంటినెంట్ రిసార్ట్‌లో శనివారం రాత్రి హల్దీ వేడుకలను ఆదివారం గణతంత్ర దినోత్సవం రోజు తెల్లవారుజాము 4 గంటల వరకు నిర్వహించారు. డీజే పెద్ద శబ్దాలతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు రిసార్ట్‌కు చేరుకొని ఈవెంట్ నిర్వాహకుడు, రిసార్ట్ మేనేజర్‌లపై కేసు నమోదు చేసి, డీజేలను స్వాధీనం చేసుకున్నారు. గతంలో పలు మార్లు నిబంధనలకు విరుద్ధంగా వేడుకలు నిర్వహించడంపై కేసులు నమోదు చేశారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

నవాబుపేట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ఆదివారం మండలంలోని దాదాపూర్‌లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు మంజూరైన లబ్ధిదారులకు పత్రాలు అందించారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు మంజూర్ చేస్తుందని తెలిపారు.

రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

వికారాబాద్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని, అసెంబ్లీలోనూ ఆ చట్టాలకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహేందర్, మల్లేశ్ డిమాండ్ చేశారు. ఆదివారం వికారాబాద్ ఎన్టీఆర్ చౌరస్తాలో సంయుక్త కిసాన్ మోర్చ దేశ వ్యాప్త పిలుపులో భాగంగా నిరసన తెలిపారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పించాలన్నారు. నాయకులు గీత, రాములు, శ్రీనివాస్, శ్రీకాంత్, జైపాల్, ప్రసాద్, మల్లేశ్, రాములు, మాణిక్యం, బోయిని శ్రీనివాస్, వెంకటయ్య, శ్రీనివాస్, వెంకటేశ్ పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన కేసీఆర్

(3వ పేజీ తరువాయి)

అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్టీఏ మెంబర్ ఎర్రవల్లి జాఫర్, మండల పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు అడుగుల రాజ్యాంగ ప్రతి ఆవిష్కరణ

ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరి వద్ద రాజ్యాంగ పుస్తకం ఉండాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. వికారాబాద్‌లోని భృంగీ ఇంటర్నేషనల్ స్కూల్‌లో 6 అడుగుల రాజ్యాంగ ప్రతిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి రాష్ట్ర మాజీ హోంమంత్రి జానారెడ్డి, ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, భృంగీ విద్యా సంస్థల గౌరవ చైర్మన్, మాజీ మంత్రి డాక్టర్ ఎ.చంద్రశేఖర్ పాల్గొన్నారు. జానారెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం ఆశించిన విధంగా ప్రజలకు ఇంకా సేవలు అందడం లేదన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, కార్యదర్శి ప్రమీల, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేశ్, జహీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిచరణ్, భృంగీ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ సాయిప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.